క్లుప్తంగా

స్థానికులకే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి

అచ్చంపేట రూరల్: నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానిక అభ్యర్థులకే ఆయా పార్టీలు టికెట్లు ఇవ్వాలని దళిత సంఘం నాయకులు విజయ్‌కుమార్, రవికుమార్, ఖదీర్ కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవిని కలిశారు. సెప్టెంబర్‌లో అచ్చంపేటలో నిర్వహించే యువత సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించారు.

షీటీంపై అవగాహన

కోడేరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీటీంపై హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా ర్యాగింగ్, వేధింపులకు గురిచేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం షీటీమ్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేఖర్, పద్మావతి, నాగేష్, వెంకటేష్, సునీత, అనిత, రేణు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల నిరసన

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంల సమ్మెకు శుక్రవారం ఏఐటీయూసీ, సీఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఒంటికాలుపై నిరసన తెలుపగా, సీఐటీయూ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి నిరసనలు వ్యక్తం చేశారు. మారేడు శివశంకర్, రామయ్య, ఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమార్చన

కందనూలు: జిల్లా కేంద్ర సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేషంగా పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి శాస్త్రోక్తంగా పంచామృత, కుంకుమ, పసుపు, పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన, లలిత సహస్ర పారాయణ పఠనం చేశారు.

రూ.30వేల విరాళం

వెల్దండ: మండలంలోని నారాయణపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి శుక్రవారం దాతలు రూ.30 వేలు సర్పంచ్ అంజినాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బాణావత్ తారసింగ్ రూ.25వేలు, హైదరాబాద్‌కు చెందిన కాంచాల శ్రీనివాస్‌రెడ్డి రూ.5వేల చొప్పున దేవాలయానికి విరాళంగా ఇచ్చారు. మజిలాల్, లచ్చిరాం, శంకర్, బిచ్చునాయక్ ఉన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

బిజినేపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు నామమాత్రంగా హాజరయ్యారు. అధికారులు నివేదికలు సమర్పించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని పల్గుతండాకు చెందిన స్వర్ణ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంఈఓ శంకర్‌నాయక్, ఎమ్మార్సీ సిబ్బంది బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.16,500 ఆర్థికసాయం చేశారు. అదేవిధంగా ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సాయం చేశారు.

వాల్‌పోస్టర్ విడుదల

తాడూరు: మండలంలోని మేడిపూర్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. కట్ట శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, శ్రీలత, జ్యోతి, మోహన్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పునుంతల: మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగి బొల్లంపల్లి మురళీ మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని శుక్రవారం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాధిత కుటుంబానని పరామర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మృతుడు మురళికి నివాళులర్పించారు.

కార్మికులకు సన్మానం

వెల్దండ: మండల కేంద్రంలో అజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికులను ఎంపీటీసీ యెన్నం ఉమవిజేందర్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అజాద్ కా అమృత్ జిల్లా కన్వీనర్ పోల్‌దాస్ రాము, బీజేపీ మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాదగిరి, నాయకులు శ్రీశైలం, రాజేందర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, రాఘవేందర్‌గౌడు, మల్లేష్, రమేష్ ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

కల్వకుర్తిటౌన్: విద్యార్థులకు చదువుతో పాటుగా సేవా కార్యక్రమాలపై అవగాహన అవసరమని రెడ్‌క్రాస్ మొబైల్ మెడికల్ యూనిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ స్వర్ణలత అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలల్లో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, రమణ, రమేష్‌రెడ్డి, కుమార్ ఉన్నారు.


అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బాలరాజు


నాగర్‌కర్నూల్‌లో..


జిల్లా కేంద్రంలో..


పెద్దకొత్తపల్లిలో ..

విప్లవ వీరుడు పాపన్నగౌడ్

కల్వకుర్తి రూరల్: విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం సర్దార్ పాపన్న 373వ జయంతిని పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సబ్‌ప్లాన్ సమితి గౌడ సంఘం, బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ వీరుడు పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి నాగనూల్ చౌరస్తా వరకు బీఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కుమార్, పసుపుల రామకృష్ణ, పృథ్వీరాజు, రాంచందర్, మోహన్‌రెడ్డి, పరుశరాం, బాలనాగులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్న గౌడ్ జయంతిలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అధికారి శ్రీధర్ జి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రామ్‌లాల్, ఎక్సైజ్ సీఐలు పరమేశ్వర్ గౌడ్, ఏడుకొండలు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పకీరయ్య, జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు లక్ష్మణగౌడ్, నాగరాజు గౌడ్, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: పట్టణంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, మండల కౌండిన్య దళ అధ్యక్షుడు ప్రసాద్‌గౌడ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు.

కొల్లాపూర్: పట్టణంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆదిరాల యాదన్నగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు తమటం సాయికృష్ణగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వంగ రాజశేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గోవింద్‌గౌడ్, విజయ్‌గౌడ్, సురేందర్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్ తదితరులున్నారు.

చారకొండ: మండల కేంద్రంలో యువజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతిని నిర్వహించారు. గుండె శివ, కిరణ్ గౌడ్, గణేష్, ఉదయ్, మధు, మహేష్, ప్రశాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతి నిర్వహించారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, నాగరాజుగౌడ్, తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిప్పతయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, బాలగౌడ్, వెంకటయ్యగౌడ్, మల్లయ్యగౌడ్, పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో పాపన్న చిత్రపటానికి బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేశగొని సాంబశివగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానందరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కాటమోని లింగన్‌గౌడ్ పానుగంటి నర్సింహ పాల్గొన్నారు.


కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


కొల్లాపూర్‌లో..


చారకొండలో..


ఉప్పునుంతలలో..


కోడేరులో..

హామీలు అమలు చేయాలని రాస్తారోకో


మాట్లాడుతున్న సతీష్ మాదిగ

మన్ననూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అచ్చంపేట నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జ్ సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి వివేకానంద విగ్రహం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సీఎం కేసీఆర్ జిమ్మిక్కులు, కుయుక్తులు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్‌కు మరోసారి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తారన్నారు. బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నాగరాజు, అమ్రాబాద్, పదర బీజేపీ మండల అధ్యక్షులు గోలి రాజు, కొయ్యల మల్లేష్, నాయకులు శ్రీను, రాముయాదవ్, కుమార్, అశోక్, అంజనేయులు, రమేష్, శివ, రాజు పాల్గొన్నారు.

గడప గడపకు బీజేపీ

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండలంలోని ఆర్సీతండాలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ, కొండా నాగేష్‌ల ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ కార్యక్రమంల చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శారద, నాయకులు పోల్దాస్ రాము, శివలింగం, నారాయణ, రఘు, బాలు, శరత్, చిన్నరాయుడు, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ఘన సన్మానం

లింగాల: ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన మాజీ సైనికులు కంప నర్సింహులు, ఇల్లెందుల వెంకటయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో మేరీ మాటి మేరా దేశ్ జిల్లా కోఆర్డినేటర్ రాము, మండల ప్రధాన కార్యదర్శి యాదయ్య, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు నవీన్, నాయకులు దేవేందర్, శ్రీనివాసులు, అశోక్, శంకర్, పెంటయ్య, భద్రు తదితరులు పాల్గొన్నారు.

నేడు 5కే రన్

కల్వకుర్తిటౌన్: ఓటు హక్కుపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో 5కే రన్ నిర్వహిస్తునట్లు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఎస్ఐ రమేష్ శుక్రవారం వేరు వేరు ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పంజుల రోడ్డు వరకు ఉదయం 6 గంటలకు 5కే రన్ ఉంటుందని వారు పేర్కొన్నారు.

క్రీడామైదానాల పరిశీలన

తాడూరు: మండలంలోని గుంతకోడూరు, యాదిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం క్రీడా మైదానాలను ఎంపీడీఓ గంగమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల సర్పంచ్‌లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. క్రీడా ప్రాంగణం చుట్టూ కంచె ఏర్పాటు చేసి మొక్కలు నాటాలని సూచించారు. అదేవిధంగా గుంత కోడూరులో శ్మశానవాటిక పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గౌడ సంఘం కమిటీ ఎన్నిక

కల్వకుర్తిరూరల్: మండలంలోని తోటపల్లిలో గౌడ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. నియోజకవర్గ గౌడ సంఘం కోశాధికారి వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షుడు సామాల గౌడ్ సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శిగా వెంకటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేష్‌గౌడ్, విష్ణుగౌడ్, యువజన సంఘం అధ్యక్షుడిగా సురేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన



చారకొండ: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి అర్హులను పారదర్శకంగా గుర్తించాలని ఎంపీడీఓ జయసుధ అన్నారు. శుక్రవారం జూపల్లిలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్ పర్యటించి దరఖాస్తుదారుల వివరాలు సేకరించారు. ఏపీఎం లక్ష్మయ్య, టీఏ యాదయ్య ఉన్నారు.

తాడూరు: మండలంలో 24 గ్రామ పంచాయతీలకు సంబంధించి 1811 దరఖాస్తులు అందగా అందులో 1164 దరఖాస్తులను పరిశీలించామని ఎంపీడీఓ గంగామోహన్ తెలిపారు.

నియోజకవర్గం వెనుకంజ

కల్వకుర్తిరూరల్: నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిందని గుండూరు ఎంపీటీసీ నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకపోయినా బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేను పొగుడుతూ ఎన్నడు లేని అభివృద్ధి నియోజక వర్గంలో జరిగిందని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టిసారించాలని కోరారు.

నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగురవేస్తాం



కొల్లాపూర్: నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగురవేస్తామని రాష్ట్ర నాయకుడు గగనం శేఖరయ్య అన్నారు. శుక్రవారం కోడేరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి బీఎస్పీ నాయకులు ర్యాలీగా బయలుదేరారు. బహుజన రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో కొడిగంటి నర్సింహ, జిల్లా కార్యదర్శి కాటం విష్ణుతేజ, నాయకులు వెంకటేష్ నాయుడు, విద్యారాణి, పోతుగంటి బాలకృష్ణుడు తదితరులున్నారు.

త్వరలో కోడేరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

కోడేరు: కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మీదుగా కోడేరు మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామని అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సర్పంచ్ వెంకటస్వామితో డీఎం మాట్లాడారు. ఆర్టీసీ చైర్మన్ సజ్జనర్ ఆదేశాల మేరకు అచ్చంపేట నుంచి వయా పెద్దకొత్తపల్లి మీదుగా కోడేరు వరకు బస్సును ఏర్పాటు చేస్తామని డీఎం పేర్కొన్నారు. సర్పంచ్ వెంకటస్వామితో కలిసి రూట్ వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కాటం లక్ష్మయ్య, వార్డు సభ్యులు శశికళ, చిన్నారెడ్డి, న్యాయవాది నరహరి, ఆర్టీసీ అధికారులు రాంరెడ్డి, చంద్రయ్య, బాలస్వామి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

ఉప్పునుంతల: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక యశోద ఫంక్షన్‌హాల్‌లో మండల, గ్రామ స్థాయి బూత్ కమిటీల సమీక్ష సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేయబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదాన్ని పొందాలని సూచించారు. మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, నాయకులు కొత్త చిన్న జంగిరెడ్డి, నర్సింహ్మారావు, గోవర్ధన్‌రెడ్డి, తిర్పతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమీక్ష సమావేశం లింగమయ్య కాలనీలోని కమ్యూనిటీ భవనంలో నిర్వహించారు. అమ్రాబాద్, పదర మండలాల అధ్యక్షులు హరినారాయణ గౌడ్, రామలింగయ్య యాదవ్‌ల సమక్షంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు హీర్యా నాయక్, గోపాల్, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కురుమిద్దెలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎనిమిది కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆయన ఆర్థిక సాయం అందించారు.

మండల స్థాయి పోటీలు క్రీడాకారులకు పునాది



లింగాల: మండల స్థాయి పోటీలు క్రీడాకారులకు పునాదిలాంటివని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పాండు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం 67వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు అట్టహాసంగా కొనసాగాయి. ముఖ్య అతిథిగా పాండు హాజరై విద్యార్థులకు క్రీడల్లో మెళకువలపై అవగాహన కల్పించారు. లింగాల, అంబట్‌పల్లి ఉన్నత పాఠశాలలు, సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, అంబట్‌పల్లి జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయం, బాలికల ఆశ్రమ పాఠశాల, క్యాంపు రాయవరం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన వారిని డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రుడు, హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్‌పాషా పాల్గొన్నారు.

నేడు క్రీడా పోటీలు

అమ్రాబాద్: పదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం పాఠశాల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహిస్తునట్లు ఎంఈఓ బాలకిషన్ తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖోలతో పాటు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

కిష్టారెడ్డి సేవలు మరచిపోలేం



కల్వకుర్తిరూరల్: మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి సేవలు మరచిపోలేమని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో కిష్టారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో పాటు ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్‌లో సంస్మరణ సభ నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 1000 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీ మనోహరా, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం ,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాయకులు, పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంతో పాటు మండలంలోని జూపల్లి, తిమ్మాయిపల్లి, తుర్కలపల్లి, సిర్సనగండ్ల, గైరాన్ తండా తదితర గ్రామాల్లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 3వ వర్ధంతిని నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూపల్లి వెంకట్ యాదవ్, సర్దార్ నాయక్, రవిందర్, సలీం, తిరుమల్లేష్ ఉన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో యడ్మ కిష్టారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. సర్పంచ్ భూపతిరెడ్డి, ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, నాయకులు లింగంముదిరాజ్, వెంకటయ్యముదిరాజ్, ఎర్రశ్రీను, జంగయ్య, మల్లయ్య, గన్యనాయక్, గజినిశ్రీను ఉన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి



కల్వకుర్తిరూరల్: కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెసరకాయల జంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన తెలకపల్లిలో రెండు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసే సందర్భంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకా బాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, గోపస్ లక్ష్మణ్, దేశ్ నాయక్, సహాయ కార్యదర్శి నాగరాజు గౌడ్, శివశంకర్,ఎండీ మాలిక్, విజయ్‌గౌడ్, చింతల నాగరాజు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతు సంఘం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

కందనూలు: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ జిల్లా కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా జగదీశ్వర్, ఉపాధ్యక్షుడిగా అనిత, గౌరవ అధ్యక్షుడు యాదయ్య, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, సహాయ కార్యదర్శులుగా గణేష్, కోశాధికారి శ్రీలత, పాండురంగయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

పెద్దకొత్తపల్లి: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని కమ్యూనిటీ హెల్త్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో విద్యార్థులకు అంటువ్యాధులు, కళ్ల కలకపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ల కలక సోకితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు బాలాజీ సింగ్, హెల్త్ అసిస్టెంట్ చిన్నయ్య, హెచ్‌ఎం పృథ్వీరాజు, కరస్పాండెంట్ రఘుపతిరెడ్డి, డైరెక్టర్ కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

పెద్దకొత్తపల్లి: రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్‌నేరాలు అధికమవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం స్థానికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా, ఆధార్‌కార్డు, ఓటీపీ నంబర్లు చెప్పొద్దన్నారు. బ్యాంకు అధికారుల మంటూ కొందరు ఫోన్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అనుమానాస్పదస్థితిలో ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కుర్మయ్య, అశోక్ గౌడ్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

పత్తిపంట పరిశీలన



అమ్రాబాద్: పదర మండలం చిట్లంకుంటలో శుక్రవారం పత్తి పంటలను వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ పరిశీలించారు. ప్రస్తుతం పంటలు గూడ, పూత దశలో ఉన్నాయని ఇంకా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గూడ, పూత రాలకుండా ఉండేందుకు ఫార్ములా 4, లేదా 6 మందును స్ప్రే చేసుకోవాలని కోరారు. మూడు రోజులు బెంజియేట్ మందును పిచికారి చేసుకోవాలని సూచించారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో బీటీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ దార్ల కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ మాట్లాడుతూ రూ.4 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కలకొండ నుంచి వెల్దండ మండలం బైరాపూర్ వరకు బీటీరోడ్డు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శిశుపాల్‌రెడ్డి, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

కనీసం వేతనం ఇవ్వాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: వీఓఏలకు ప్రభుత్వం కనీస వేతనం రూ.18 వేల ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వీఓఏలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, నాయకులు మల్లేష్, రామస్వామి, దేవయ్య, అరుణ, వసంత పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులతో సమావేశం

అమ్రాబాద్: మండలంలోని ఉప్పునుంతలలో కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా చర్చించారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించారు. సర్పంచ్ గీత, ఈజీఎస్ ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి గణేష్, కోనేర్ సంస్థ సిబ్బంది బాలకృష్ణ, తిరుపతి, స్వాతి, షాహిన్, డోలిభగత్, ఇష్మాయిల్ పాల్గొన్నారు.